# నవతరం

నేటితరం కోసం...

పబ్లిష్: రాజమహేంద్రవరం, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ జిల్లా, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, వెస్ట్ గోదావరి సంపుటి:11 సంచిక: 27 మంగళవారం 03-02-2026 పేజీలు:4 వెల:1.00


# రాష్ట్రంలో జంగిల్ రాజ్ పరిపాలన సాగిస్తున్న చంద్రబాబు.....!

**రాష్ట్రపతి పాలన తక్షణం రాష్ట్రంలో విధించాలి....!**

**రెడ్ బుక్ రాజ్యాంగం కాదు....!**

**అంబేద్కర్ రాజ్యాంగం వచ్చేవరకు పోరాటం చేద్దాం....!**

**'అంబటి' ' జోగి' నివాసాలపై టిడిపి గూండాలు దాడి హేయం.....!**

**రావణ కాష్టంగారాష్ట్రం మారడంతో.......!**

**పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడం లేదు....**






**నవతరం, పలాస**

**తిరుమల లడ్డూ అంశాన్ని డైవర్ట్ చేయడానికే ఈ దాడులు టిడిపి నేతల మాట వినని పోలీసులకు సైతం కేసుల్లో ఇరికించే కుట్రలు, కూటమి ప్రభుత్వ నిరంకుశ పాలనపై ప్రజలు తిరగబడే రోజులు దగ్గరపడ్డాయి. పలాసలో అంబేద్కర్ విగ్రహం వద్ద వైయస్సార్సీపీ శ్రేణులతో రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు చేపట్టిన నిరసన కార్యక్రమం....**

రాష్ట్రంలో సామాన్యుడి నుంచి రాష్ట్ర మాజీ మంత్రుల వరకు ప్రాణాలకు రక్షణలేకుండా పోయిందని, నిజాలు బయటపడినప్పుడు నియంతలు ఎప్పుడూ హింసికే పాల్పడతారని చెప్పడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని జంగిల్ రాజ్ మార్చారని రాష్ట్ర మాజీ మంత్రి, వైయస్ఆర్సీపీ పలాస నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం పలాస- కాశీబుగ్గ మున్సిపాలిటీ లో స్థానిక బస్టాండ్ వద్ద మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేష్ నివాస గృహాలపై టిడిపి గూండాలు దాడి చేసిన ఘటనకు నిరసనగా వైఎస్ఆర్సిపి పలాస నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సిదిరి అప్పలరాజు నేతృత్వంలో డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, అక్కడ వైసీపీ శ్రేణులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ అప్పలరాజు మాట్లాడుతూ, గడిచిన 20 నెలలుగా రాష్ట్రంలో రాక్షస రాజ్యం, అరాచక పాలన రోజురోజుకు పెరిగిపోతుందన్నారు. ఇందుకు ప్రత్యక్ష సాక్ష్యంగా మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేష్ నివాసాలపై టిడిపి గూండాలు దాడి చేసిన తీరు ప్రపంచమంతా చూసిందన్నారు. ఏకంగా మాజీ మంత్రి జోగిరమేష్ ఇంటికి నిప్పు పెట్టి విధ్వంసం సృష్టిస్తే, అంబటి రాంబాబుపై హత్యాయత్నం చేశారని ఆయన ఆరోపణలు చేశారు. ఈ సంఘటనలకు ముందు మాజీ మంత్రి విడదల రజనీపై, మాజీ శాసనసభ్యులు భూమన కరుణాకర్ రెడ్డి పై, మరికొందరు వైసిపి నాయకులు, కార్యకర్తలపై తెలుగుదేశం పార్టీకి చెందిన గూండాలు దాడి చేశారన్నారు. వారి అరాచకాలు దుర్మార్గం అన్నారు. రాష్ట్రాన్ని రావణ కాష్టంగా చేసేందుకు చంద్రబాబు ప్రభుత్వం శతవిధాల ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. రాష్ట్రంలో రాజకీయంగా వైఎస్సార్సీపీని ఎదుర్కోలేక, ప్రజలకు మంచి పాలన అందించడం చేతకాక ఈ దురాగతాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఇది జంగిల్ రాజ్గా పిలవబడే బీహార్ లో కూడా ఇలా అమానుషమైన దాడులు నివాసాల మీద, కార్యాలయాల మీద జరగవన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతాయుతమైన స్థానంలో ఉన్న చంద్రబాబు రాజకీయ కుట్ర కోసం ఇంతగా దిగజారడం సిగ్గుచేటునన్నారు. డైవర్షన్ రాజకీయాలు చేయడంలో చంద్రబాబు దిట్ట అని డాక్టర్ అప్పలరాజు విమర్శించారు. వైయస్సార్సీపీ నేతలు, కార్యకర్తలపై రాష్ట్రవ్యాప్తంగా దాడులకు తెగబడాలని కూటమి ప్రభుత్వ పార్టీ కార్యకర్తలు, గూండాలను ఆ రంగంలోకి దించిందని, వారు కర్రలు, రాళ్లు, ఇతర మారణాయుధాలు పట్టుకొని మరీ కనిపించిన వారిపై విచక్షణ రహితంగా దాడులతో విరుచుకు పడుతున్నారన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో విద్య, వైద్యం, వ్యవసాయం అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగితే.. చంద్రబాబు పాలనలో అరాచకాలు, ఆక్రమణలు, అత్యాచారాలతో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందన్నారు. నాలుగు సార్లు సీఎంగా చేసిన చంద్రబాబు రాష్ట్రానికి చేసింది ఏమీ లేదని ధ్వజమెత్తారు. పైపెచ్చు రూ. 5కు టీ కూడా రాని ఈ రోజుల్లో 99 పైసలకే ఎకరం భూమిని రియల్ ఎస్టేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని ఆయన మండిపడ్డారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, రాష్ట్రంలో అరాచక పరిస్థితులు, రెడ్ బుక్ రాజ్యాంగం అమలు కావడంతో పారిశ్రామికవేత్తలు మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఎవరు ముందుకు రాక ఇతర రాష్ట్రాలకు వెళ్ళి పోతున్నారన్నారు. శాంతి భద్రతలు పరిరక్షించవలసిన పోలీసు ఉన్నతాధికారులు సైతం రెడ్ బుక్ రాజ్యాంగంప్రకారం నడుచుకోవాలంటూ.. లేకపోతే వాళ్లపై కూడా చర్యలు తప్పవంటూ కూటమి ప్రభుత్వ పాలకులు బెదిరించడంతో.. పోలీసులు ప్రేక్షకు పాత్ర వహించడం పరిపాటిగా మారిందన్నారు. రాష్ట్రంలో అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగం ప్రకారం పరిపాలన సాగడం లేదని, రెడ్ బుక్ రాజ్యాంగం వల్ల ప్రజల ప్రాణాలకు రక్షణ కరువైన నేపథ్యంలో రాష్ట్ర గవర్నర్ జోక్యం చేసుకొని తక్షణం రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని డాక్టర్ అప్పలరాజు డిమాండ్ చేశారు. రాబోవు రోజుల్లో ఈ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నారని, మళ్లీ ముఖ్యమంత్రిగా వైయస్ జగన్ అన్నను చేసుకునేందుకు ప్రజలు సిద్ధంగాఉన్నారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో పచ్చ మూకల విధ్వంసం కొనసాగిస్తున్న తీరుపై వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో త్వరలో రాష్ట్రపతిని కలుస్తామని ఆయన చెప్పారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలను వివరించి రాష్ట్రపతి పాలన పెట్టాలని గవర్నర్కు కోరుతామని డాక్టర్ అప్పలరాజు స్పష్టం చేశారు. ఇప్పటికైనా పోలీస్ యంత్రాంగం, కేంద్ర హోం శాఖ చొరవ తీసుకొని రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పలాస పట్టణ అధ్యక్షులు శిష్టు గోపి, పలాస ఎంపీపీ ప్రతినిధి ఉంగ సాయి కృష్ణ యాదవ్, వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి బండి దుర్యోధనరావు, మందస ఎంపీపీ డొక్కరి దానయ్య యాదవ్, వైఎస్ఆర్సిపి ఉపాధ్యక్షులు పైల చిట్టిబాబు, జిల్లా కార్యదర్శి దువ్వాడ మధుకేశ్వరరావు, వైఎస్ఆర్సిపి మందస మండల యువజన అధ్యక్షులు సేనాపతి **మిగతా 2లో**

# 'అంబటి'పై హత్యాయత్నం అమానుషం

**వారు కార్యకర్తలా.. గూండాలా? .....!**

**మాజీ మంత్రుల ఇళ్ళపై దాడి చేస్తారా.....?..**

**ప్రజల దృష్టి మళ్లించేందుకే కూటమి నేతల దాడులు....!**

**ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బ తినడంతో..**

**పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టేందుకు అనాసక్తి ..!**

**ఇలాంటి సంఘటనలను చంద్రబాబు ప్రోత్సహిస్తున్నారా....!**

**రాష్ట్రంలో అరాచక పాలన**

**వైయస్సార్సీపి జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు....!**



**నవతరం, పలాస**

వైయస్సార్సీపి రాష్ట్ర నేత, మాజీమంత్రి అంబటి రాంబాబు నివాసంపై జరిగిన దాడి ప్రజాస్వామ్యంలో మాయని మచ్చని ప్రజాస్వామ్యానికి కలిగించే చర్యని, ఇది ముమ్మాటికి అనాగరిక చర్య అని వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు తీవ్రంగా కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. సోమవారం పలాసలో బమ్మిడి దుర్యోధనరావు వైసిపి కార్యాలయంలో మాట్లాడుతూ, మాజీమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత అంబటి రాంబాబును పోలీసులు అరెస్టు చేయడం అత్యంత హేయమని, ఇది తెలుగుదేశం ప్రభుత్వ నియంతృత్వ పాలనకు నిదర్శనమని బమ్మిడి దుర్యోధనరావు మండిపడ్డారు. అంబటి రాంబాబు ను అరెస్టు చేసే క్రమంలో పోలీసులు ప్రవర్తించిన తీరు.. తెలుగుదేశం పార్టీ గూండాలు చేసిన రౌడీయిజంపై ప్రజలు చర్చించుకుంటున్నారని చెప్పారు. తిరుమల పవిత్రతను దెబ్బతీసేలా చంద్రబాబు వ్యాఖ్యలు చేయడం దారుణం అన్నారు. లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు, పంది కొవ్వు కలిసిందంటూ ఎలాంటి ఆధారాలు లేకుండా సీఎం స్థాయిలో ఉన్న వ్యక్తి మాట్లాడడాన్ని హేయ మైన చర్యగా అభివర్ణించారు. సి.బి.ఐ ఇచ్చిన నివేదిక కూటమి ప్రభుత్వానికి చెంపపెట్టు అన్నారు. భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో సిబిఐ ఆధ్వర్యంలో సిట్ నివేదిక సమర్పించడంతో, చంద్రబాబు చేసిన ఆరోపణలపై క్షమాపణలు కోరకుండా వెంటనే మాట మార్చి పంది కొవ్వు కాదని, కొన్ని రసాయనాలు కలిసాయంటూ మళ్లీ కొత్త రాగం అందుకుంటున్నారని బమ్మిడి దుర్యోధనరావు విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూ లో జంతువుల కొవ్వు కలిసిందంటూ కూటమిన్ నేతలు సాగించిన దుష్ప్రచారం బూటకమని సిబిఐ నివేదికతో బట్ట బయ లైందన్నారు. అయినా టిడిపి నేతలు ఇంకా దిగజారి నీచంగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడానికి అంబటి రాంబాబు ఖండిస్తూ , తక్షణం ఫ్లెక్సీలను తొలగించాలని సూచించారని, అప్పుడు జరిగిన వాగ్వాదంలో తెలుగుదేశం పార్టీ రౌడీలు అంబటి రాంబాబుపై హత్యాయత్నానికి పాల్పడం అమానుషమన్నారు. అంబటి రాంబాబును ఎప్పుడెప్పుడు అరెస్టు చేద్దామని దురుద్దేశంతో పోలీసులు ఆయన్ని అక్రమంగా అరెస్టు చేశారన్నారు. ఈ దాష్టికాన్ని చూస్తే రాష్ట్రంలో అరాచక, దుర్మార్గ పాలన నడుస్తుందనే విషయం అర్థమవుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, డైవర్షన్ రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. చంద్రబాబు కూటమి పాలనలో రాష్ట్ర మంత్రిగా కొనసాగుతున్న ఆయన తనయుడు నారా లోకేష్ పరిపాలనలో వైఫల్యం చెందినప్పటికీ, ఎలాగైనా రాష్ట్ర ముఖ్యమంత్రిగా కుమారుడికి చేయాలన్న సంకల్పంతో చంద్రబాబు రాష్ట్రాన్ని రావణకాష్టంగా మార్చి, తన పంతం నెగ్గించుకునే దుర్మార్గపు ఆలోచనతో ప్రజా కంటక పాలన సాగిస్తున్నారని ఆయన విమర్శించారు. ఒకప్పుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉన్నప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ బ్రహ్మాండంగా ఉండేదని, కూటమి ప్రభుత్వం వచ్చాక అరాచక పాలన సాగడంతో రాష్ట్రానికి పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టడానికి వెనుకంజ వేస్తూ ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నారన్నారు. రాష్ట్రంలో గుండా రాజ్ పాలనకు కూటమి ప్రభుత్వం తక్షణం స్వస్తి పలికి, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రజాస్వామ్యం కాపాడేలా కూటమి ప్రభుత్వ భాగస్వామ్య పార్టీలు ఆలోచించాలని బమ్మిడి దుర్యోధనరావు సూచించారు.

# దాడులు, కేసులతో డైవర్షన్‌డ్రామాలు.....!

**- తిరుమల లడ్డూపై సిట్ చార్జిషీట్,......!**

**గీతం భూదోపిడీతో ఇరకాటంలో ప్రభుత్వం.....!**

**- దాన్నుంచి ప్రజలదృష్టి మళ్లించడానికే వైయస్సార్సీపీ నాయకులపైవరుస దాడులు....!**

**- లడ్డూ తయారీలో జంతువులకొవ్వు కలిసిందంటూ ఫ్లెక్సీలు.....! ఏర్పాటు చేసి విద్వేషాలకు కుట్ర**

**- కూటమి నాయకుల అరాచకాలపై పోలీసులకు వైయస్సార్సీపీ ఫిర్యాదు...!**

**నవతరం, విశాఖపట్నం:**

కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా తిరుమల లడ్డూ ప్రసాదంపై తప్పుడు ప్రచారం చేస్తూ విశాఖలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంపై వైయస్సార్సీపీ నాయకులు 4వ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. విశాఖ జిల్లా వైయస్సార్సీపీ అధ్యక్షుడు కెకె రాజు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేసి వచ్చారు. అనంతరం స్టేషన్ బయట వారు మీడియాతో మాట్లాడారు. మతవిద్వేషాలను రెచ్చగొట్టేలా అర్థరాత్రి విశాఖలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తక్షణమే తొలగించాలని, వాటిని ఏర్పాటు చేసిన వారిపై పోలీసులు చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సనాతన ధర్మానికి బ్రాండ్ అంబాసిడర్లుగా ఫీలయ్యే బీజేపీ నాయకులు తిరుమల లడ్డూపై టీడీపీ నాయకులు విషం చిమ్ముతుంటే ఎందుకు మౌనంగా ఉన్నారు? అని ప్రశ్నించారు. విశాఖలో రూ. 5 వేల కోట్ల విలువైన భూములు చంద్రబాబు తన కుటుంబ సభ్యుడికి చెందిన గీతంకి కట్టబెట్టడంపై మేం ఉద్యమిస్తుంటే దాన్ని డైవర్ట్ చేయడానికే ఈ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి మతాలు, పార్టీల మధ్య గొడవలు సృష్టించే కుట్ర చేస్తున్నారని వారు మండిపడ్డారు.

చంద్రబాబు ప్రజల్లో భయోత్పాతం సృష్టిస్తున్నాడు

**– కెకె రాజు, విశాఖ జిల్లా వైయస్సార్సీపీ అధ్యక్షుడు**

తిరుమల లడ్డూకి వాడిన నెయ్యిలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్, ఇతర కూటమి నాయకులు ఆరోపించినట్టుగా జంతువుల కొవ్వు కానీ, చేపల నూనె కానీ కలవలేదని సీబీఐ సిట్ చార్జిషీట్తో తేటతెల్లం అయ్యింది. సిట్ నివేదిక బయటకు రావడంతో రాజకీయ లబ్ధి కోసం కోట్లాది మంది భక్తులు ఆరాధించే కలియుగదైవం శ్రీ వేంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదంపైనే తప్పుడు ప్రచారం చేయడాన్ని ప్రజలు తట్టుకోలేకపోతున్నారు. దాన్నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు లడ్డూలో జంతువుల కొవ్వు కలవలేదని చెప్పిన వారి ఇళ్ల మీద కూటమి నాయకులు దాడులతో తెగబడుతూ విధ్వంసం సృష్టిస్తున్నారు. వారే దాడులు చేసి బాధితులైన మా పార్టీ నాయకులను అక్రమంగా అరెస్టు చేయిస్తున్నారు. వరుసపెట్టి మా పార్టీ నాయకులు భూమన కరుణాకర్‌రెడ్డి, విడదల రజని, బొల్లా బ్రహ్మనాయుడు, అంబటి రాంబాబుల మీద జోగి రమేష్ ఇంటి మీద ప్రణాళిక ప్రకారం దాడులు చేయించారు. చంద్రబాబు అసమర్థ పాలనను ప్రశ్నిస్తే టీడీపీ గూండాలను దాడులకు ఉసిగొల్పుతున్నారు. దాడులు, కేసులతో ప్రశ్నించే గొంతు నొక్కాలని చూస్తున్నారు. ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న చంద్రబాబే శాంతిభద్రతలకు విఘాతం కలిగేంచేలా వ్యవహరిస్తూ ప్రజల్లో భయోత్పాతాన్ని సృష్టిస్తున్నాడు. నేరుగా కూటమి ఎమ్మెల్యేలే దాడుల్లో పాల్గొంటూ విధ్వంసం సృష్టిస్తూ ప్రజలకు ఏం సందేశం ఇస్తున్నట్టు? ఇంత చేసి కూడా తన ఎల్లో మీడియాతో ఆ నెపాన్ని వైయస్సార్సీపీ మీదకు నెట్టే కుట్ర చంద్రబాబు చేస్తున్నాడు. భక్తుల విశ్వాసాలను దెబ్బతీసేలా మాట్లాడిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ లు శ్రీవారి భక్తులకు క్షమాపణలు చెప్పాలి. రాజకీయ నాయకులకు బానిసలుగా వ్యవహరిస్తున్న కొంతమంది పోలీసులకు రాబోయే రోజుల్లో ప్రజలే బుద్ధిచెబుతారు. అర్ధరాత్రి విశాఖలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తక్షణమే తొలగించాలి. మతవిద్వేషాలను రెచ్చగొట్టేలా వ్యవహరిస్తున్న కూటమి నాయకులపై పోలీసులు చట్టపరంగా చర్యలు తీసుకోవాలి. సనాతన ధర్మానికి బ్రాండ్ అంబాసిడర్లుగా ఫీలయ్యే బీజేపీ నాయకులు తిరుమల లడ్డూపై టీడీపీ నాయకులు విషం చిమ్ముతుంటే ఎందుకు మౌనంగా ఉన్నారు? ఈ ఫ్లెక్సీలపై తక్షణమే బయటకొచ్చి తొలగించేలా చూడాలి. విశాఖలో రూ. 5 వేల కోట్ల విలువైన భూములు చంద్రబాబు తన కుటుంబ సభ్యుడికి చెందిన గీతంకి కట్టబెట్టడంపై మేం ఉద్యమిస్తుంటే దాన్ని డైవర్ట్ చేయడానికే ఈ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి మతాలు, పార్టీల మధ్య గొడవలు సృష్టించే కుట్ర చేస్తున్నారు.




**రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలి**

**వరుదు కళ్యాణి, ఎమ్మెల్సీ**




రాష్ట్రంలో కూటమి నాయకులు సృష్టిస్తున్న విధ్వంసం చూస్తుంటే మనం ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నామా ఆఫ్ఘనిస్తాన్‌లో ఉన్నామా అనే అనుమానం కలుగుతోంది. వైయస్సార్సీపీ నాయకుల ఇళ్ల మీద పెట్రోల్ బాంబులతో దాడులు చేస్తుంటే పోలీసులు చోద్యం చూడటం దుర్మార్గం. అంబటి రాంబాబు గారు తన వ్యాఖ్యలపై పశ్చాత్తాపం ప్రకటిస్తూ వెనక్కి తీసుకుంటున్నానని ప్రకటించినా దాడులు చేసి ఇంటిని ధ్వంసం చేశారంటే ఇది **మిగతా 2లో**

(మొదటిపేజీ తరువాయి)

# రాష్ట్రంలో జంగిల్ రాజ్ పరిపాలన సాగిస్తున్న చంద్రబాబు.....!

కిషోర్, వైఎస్ఆర్సిపి పలాస రూరల్ అధ్యక్షులు దువ్వాడ రవి, కౌన్సిలర్లు కర్రీ మాధవరావు, గుజ్జు జోగారావు, దున్న నిర్మల సత్యం, వైఎస్ఆర్సిపి నేతలు అందాల శేషగిరి యాదవ్, చింతాడ గణపతి, బాడ జగన్నాయకులు, బత్తిన తేజ, అగ్గున సూర్యారావు,సౌర్ర ఢిల్లీ శ్వరరావు, చింతాడ మాధవరావు, పినకాన ముకుంద, మార్పు కృష్ణ, మార్పు వెంకటరమణ, మల్ల సురేష్, వాయులపల్లి శ్రీనివాసరావు, సరస్వతి, మార్పు యుగంధర్, యాళ్ల సంతోష్, రాపాక శేషగిరి, కర్రి గోపాల్, నర్తు వెంకటరమణ యాదవ్, కిర్రి రాజారావు, బగాధి హరికృష్ణ, అంబటి ఆనంద్, మజ్జి హేమరాజ్, నాగేశ్వర్ బృందావన్, తమ్మి నాన శాంతారామ్, డొక్కరి హరికృష్ణ, దల్లి జానకి రెడ్డి, ఈరోతు హేమ సుందర్,బిరాటి వల్లభ, కంచరాన చినబాబు తదితరులతోపాటు నియోజకవర్గం నలుమూలల నుంచి వైయస్సార్సీపి నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## దాడులు, కేసులతో డైవర్షన్‌డ్రామాలు....!

ప్రణాళిక ప్రకారం ఆయన్ను అంతం చేయడానికి జరిగిన కుట్ర. ఈ దాడిపై చంద్రబాబు, పవన్ కళ్యాణ్, హోంమంత్రి ఎందుకు స్పందించలేదు? తిరుమల లడ్డూ విషయంలో కూటమి నాయకులు చేసిన కుట్రను బయటపెడుతుంటే కూటమి నాయకులు తట్టుకోలేకపోతున్నారు. గీతంకి భూములు కట్టబెట్టడంపై ప్రశ్నిస్తూ ప్రభుత్వం సమాధానం చెప్పుకోలేకపోతుంది. ప్రభుత్వంపై వస్తున్న తీవ్ర వ్యతిరేకతకు సమాధానం చెప్పుకోలేక వరుసపెట్టి మా నాయకులపై దాడులు చేస్తున్నారు. ఎమ్మెల్యే గల్లా మాధవి, ఆమె భర్త దాడుల్లో పాల్గొనడంపై ఏం సమాధానం చెబుతారు? తిరుమల లడ్డూపై చేసిన దుష్ప్రచారానికి వారు క్షమాపణలు చెప్పాలి. అధికార పార్టీ నాయకులే విద్వేషాలు రెచ్చగొట్టి శాంతిభద్రతల సమస్య సృష్టిస్తున్నారు. దీనిపై గవర్నర్ కలగజేసుకుని రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనకు సిఫార్సు చేయాలి. సమన్వయకర్త తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి, మొల్లి అప్పారావు, డిప్యూటి మేయర కట్టామురి సతీష్, ఎస్.ఇ.సి సభ్యులు రొంగాలి జగ్గన్నాధం, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్ రాజు, తాడి జగన్నాథ్ రెడ్డి, పల్లా దుర్గారావు, రాష్ట్ర అనుబందం విభాగలు కార్యనిర్వాహక అధ్యక్షులు జివి రవి రాజు, మాజీ చైర్మన్లు అలంపల్లి రాజ బాబు, ఆల్ఫా కృష్ణ, జోనల్ అనుబంధ అధ్యక్షులు పివి సురేష్, ముట్టి సునిల్ కుమార్, సేనాపతి అప్పారావు, జిల్లా అనుబంధ అధ్యక్షులు బర్కత్ అలీ, బోని శివ రామకృష్ణ, రాయపురెడ్డి అనిల్ కుమార్, కర్రి రామా రెడ్డి, పీలా ప్రేమ కిరణ్ జగదీష్, దేవరకొండ మార్కెండేయులు, బోండా ఉమా మహేశ్వర రావు, కార్పొరేటర్లు అల్లు శంకర్ రావు, సాది పద్మారెడ్డి, రేయ్యి వెంకట రమణ, కెవి.శశికళ, వార్డు అధ్యక్షులు చొల్లంగి నాగేశ్వరరావు, బెసెట్టి విలియం ప్రసాద్, జక్కంపూడి సత్యనారాయణ, పైడి రమణ, బి.గోవింద్ రాజు, డొప్ప శ్రీను, లాలం వేణు గోపాల స్వామి, మెట్ట ధమయంతి, ద్రయం శెట్టి శ్రీనివాస్, గోడెసి శ్రీనివాస్ రెడ్డి, బొడ్డా గోవిందా, పార్టీ నాయుకులు విక్టర్, రామన్న పాత్రుడు, దుళ్ళ రామ కృష్ణ రెడ్డి, సుశిల, గంగా మహేష్, గాలి ప్రసాద్, అమ్మాజీ, బొద్దేటి కిరణ్ మ్ముల సంతోష్, బంగారు భవాని శంకర్, పులగం శ్రీనివాస రెడ్డి, బద్రి, అనిల్, సూర్య, మహేష్, సుజాత, రామ, అది లక్ష్మి మౌలక రెడ్డి తదితరాలు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే ప్రాణ భద్రత : ట్రాఫిక్ ఎస్ఐ కె.పాపారావు

### రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత: లా అండ్ ఆర్డర్ ఎస్ఐ పి.శివ




**నవతరం, ఆనందపురం**

ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే ప్రాణాలకు భద్రత ఉంటుంది. సోమవారం నాడు ఆనందపురం కూడలిలో ఓఎస్జి ఫౌండేషన్, ఉత్తరాంధ్ర గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలపై అవగాహన ర్యాలీ ప్లకార్డులతో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ కె.పాపారావు, లా అండ్ ఆర్డర్ ఎస్ఐ పి.శివ పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ట్రాఫిక్ ఎస్ఐ కె.పాపారావు మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు పిల్లలకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని తల్లిదండ్రులు కూడా శిక్షకు బాధ్యులు అవుతారని ఆయన తెలిపారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించాలంటే వాహనదారులు హెల్మెట్, సీటుబెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, త్రిబుల్ రైడింగ్ చేయకూడదన్నారు., మొబైల్ మాట్లాడుతూ వాహనం నడపడం ప్రమాదకరమని, ట్రాఫిక్ సిగ్నల్ నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరి ప్రాణం అమూల్య మని, రోడ్డు ప్రమాదాలు నివా రించాలంటే తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటిం చాలని ఓఎస్జి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు శివ దళాయి అన్నారు. అనంతరం లా అండ్ ఆర్డర్ ఎస్ఐ శివ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే రహదారి భద్రతపై అవగాహన పెంపొం దించడం అవసరమని, ఇందుకు స్వచ్ఛంధ సంస్థలు ముందుకు రావాలన్నారు. విద్యార్థుల్లో రహదారి భద్రతపై చైతన్యం కల్పించేందుకు ఓ ఎస్ జి ఫౌండేషన్, గ్రామీణ వైద్యుల సంఘం చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని, భవిష్యత్తులో కూడా పూర్తి సహకారం అందిస్తా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో పితల గోవింద్, చల్ల రామిరెడ్డి, యారంశెట్టి సంతోష్, పైడిరాజు, జోనల్ అధ్యక్షుడు మమ్ముల తిరుపతిరావు, సలహాదారు కోన ప్రకాశ్, ప్రధాన కార్యదర్శి గెద్ద చిరంజీవి, సహాయ కార్యదర్శి కె.నారాయణరావు, వినోద్, పి.సుధాకరరెడ్డి, రఘు, శ్రీనివాస్, శ్రీ వెంటేశ్వర స్కూల్ ప్రిన్సిపాల్ వంశీ, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంబటి వ్యాఖ్యలు వైసీపీ అహంకారానికి నిదర్శనం: ప్రగడ నాగేశ్వరరావు

**నవతరం, యలమంచిలి**

మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలపై రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు యలమంచిలి నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు తీవ్రంగా మండిపడ్డారు. శనివారం యలమంచిలిలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్య విలువలను, మహిళల గౌరవాన్ని కించపరిచేలా మాట్లాడటం వైసీపీ నేతల రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమని నాగేశ్వరరావు విమర్శించారు. మాజీ మంత్రి స్థాయిలో ఉండి ఇంతటి అసభ్యకర భాషను వాడటం శోచనీయమన్నారు. "మాజీ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి మీకు నేర్పిన సంస్కారం ఇదేనా?" అని ఆయన ఘాటుగా ప్రశ్నిం చారు. అధికారంలో ఉన్నప్పుడు వ్యవస్థలను భ్రష్టు పట్టించిన వైసీపీ నేతలు, ఇప్పుడు ప్రతిపక్షంలో ఉండి నోరు అదుపులేకుండా మాట్లాడుతున్నా రని ధ్వజమెత్తారు. ఇలాంటి బూతు పురాణాలు పలికే నేతలకు బుద్ధి రావాలంటే ప్రభుత్వం చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని, అప్పుడే రాష్ట్రంలో సామాజిక సమతుల్యత కాపాడబడు తుందని స్పష్టం చేశారు. తిరుమల లడ్డూ కల్తీ విషయంలో వైసీపీ అబద్ధపు ప్రచారాలు చేస్తోం దని నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సిట్ క్లీన్‌చిట్ ఇచ్చిందని అబద్ధాలు చెబుతు న్నారు, కానీ లడ్డూ తయారీలో రసాయనాలు వాడినట్లు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తు లకు వైసీపీ నేతలు ఏం సమాధానం చెబు తారు?" అని నిలదీశారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు పీలా తులసీరామ్, లాలం భరత్, పెంటకోట విజయ్, ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, గొర్లి శివన్నారా యణ మూర్తి, గవర కార్పోరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, క్లస్టర్ ఇంచార్జ్ యాంద్ర అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.




# ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె

### ఎంపీడీవోకు పంచాయతీ కార్మికుల నోటీసు

**నవతరం, అచ్యుతాపురం**

తమ సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన సమ్మెలో అచ్యుతాపురం మండల పంచాయతీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొననున్నారు. ఈ మేరకు సోమవారం అచ్యుతాపురం ఎంపీడీవో బి.చిన్నారావుకు కార్మికులు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ కూండ్రపు సోమునాయుడు, ఏపీ పంచాయతీ వర్కర్స్ &



హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఆడారి నాగేశ్వరరావులు మాట్లాడుతూ గ్రామాల్లో వేల సంఖ్యలో కార్మికులు వెట్టిచాకరి చేస్తూ చాలీచాలని వేతనాలతో కాలం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక 'లేబర్ కోడ్ల'ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, గుర్తింపు కార్డులు, ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సౌకర్యాలు కల్పించాలనీ, పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించడంతో పాటు సబ్బులు, నూనెలు, నాణ్యమైన బూట్లు, మాస్కులు వంటి రక్షణ పరికరాలు అందించాలనీ డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపడుతున్న ఈ సమ్మెకు కార్మికులందరూ కలిసిరావాలని నేతలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పి.శ్రీరాములు, బి.నాగమణి, సిహెచ్.అప్పారావు మరియు పలువురు కార్మికులు పాల్గొన్నారు.

# రైల్వే స్టేషన్లో మూడో నెంబర్ ప్లాట్ఫారంపై ఇద్దరు అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకున్న జిఆర్పి & ఆర్‌పిఎఫ్ సిబ్బంది

**నవతరం, తుని**



ఉన్నత అధికారుల ఆదేశాలు మేరకు కాకినాడ లైన్ ఇన్స్పెక్టర్ టి.శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో తుని జిఆర్‌పి సబ్ ఇన్స్పెక్టర్ అయిన జి.శ్రీనివాసరావు మరియు జిఆర్పి & ఆర్‌పిఎఫ్ సిబ్బంది మరియు కలిసి ఈరోజు అనగా తేదీ 02/02/2026 న ఉదయం రైళ్లలో నేరాలు అదుపు చేయట మేరకు అన్నవరం రైల్వే స్టేషన్ మూడో నెంబర్ నెంబర్ ప్లాట్ఫారంపై అనుమానిత వ్యక్తులను చెకింగ్ చేస్తుండగా ఇద్దరు అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరిగింది వారి వద్ద నుండి 26.000 గ్రామ్స్ గోల్డ్ ఆర్నమెంట్స్ మరియు 900 నగదు మొత్తంగా కలిపి 3,30,000/- విలువ గల ప్రాపర్టీని రికవరీ చేయడం జరిగింది. పై ముద్దాయిలను ఇద్దరినీ అదుపులో తీసుకొని అరెస్ట్ చేయడమైనది, రికవరీ చేసి దాంట్లో ప్రతిభ కనబరిచిన అర్ పి హెచ్ సి పి శ్రీనివాసరావు, శ్యాం త్రినాధ్, డి.సూర్యప్రకాష్‌రావు, ఆర్పీఎఫ్ ఎస్ఐ సతీష్ సామర్లకోట ఆర్పీఎఫ్ సిబ్బంది అనకాపల్లి ఆర్పీఎఫ్ సిబ్బంది అశోక్ కుమార్, రాంప్రసాద్ పాల్గొన్నారు. వీరందరినీ అధికారులు ప్రశంసించారు. ముద్దాయిలు మైలుపిల్లి లోకేష్ మరియు బొట్ట ఆకాష్ విశాఖపట్నం వాస్తవ్యుల

# మాజీ మంత్రి అంబటి రాంబాబుపై అక్రమ అరెస్టును కండిస్తున్నాము

**నవతరం, రాజాం**



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబటి రాంబాబుని ప్రభుత్వం అక్రమ అరెస్ట్ చేయడాన్ని జడ్పీ వైస్ చైర్మన్ సిరిపురపు జగన్మోహనరావు ఆధ్వర్యంలో సంతకవిటి మండల వైసిపి నాయకులు అరెస్టును ఖండించారు. ఈ సందర్భంగా జడ్పీ వైస్ చైర్మెన్ మాట్లాడుతూ ప్రభుత్వ తీరు పూర్తిగా అప్రజాస్వామికమని, రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగానే ముందస్తు ప్రణాళికతో ఈ అరెస్టులు చేస్తున్నారని, ఇది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని మండిపడ్డారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్నారనే భయంతోనే వైఎస్సార్ సీపీ నాయకులపై అక్రమ కేసులు బనాయించి వారి గొంతు నొక్కేటందుకే ఈ అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నారని విమర్శించారు. అభివృద్ధిని గాలికొదిలేసి, ప్రతిపక్ష నాయకులను వేధించడమే ధ్యేయంగా ప్రస్తుత ప్రభుత్వం పాలన సాగిస్తోందని అన్నారు. అక్రమ అరెస్టులతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులను భయపెట్టలేరని, ప్రజల పక్షాన మా పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. తక్షణమే అంబటి రాంబాబుపై పెట్టిన అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గురుగుబెల్లి స్వామినాయుడు, గంద్రేటి కేసరి, రాగోలు రమేష్ నాయుడు, డోల తిరుపతిరావు, పప్పల గణపతి, వావిలపల్లి రమణ, తదితర వైసిపి సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## నా సామి రంగ...

(అక్షర సేద్యం)

అలతి అలతి పదాలతో
పసందైన పదపొందికతో
అతి సుందరమైన సులభ శైలిలో
భావ గాంభీర్యంతో అర్థవంతంగా

ఊరించే ఉపమానాలతో
అలంకారాలే ఆభరణాలుగా
ప్రతీకలే ప్రాణంగా ఒక కవి
రుచికరమైన ఓ కవితను వండివడ్డిస్తే...

అందమైన అజంతాశిల్పంలా చెక్కి
నవరస భరితమైన ఓ
కవితనందిస్తే...

భర్తే ప్రత్యక్ష దైవమని
భావించే "ముత్తైదువులు"
"మెళ్ళో తాళిని" కళ్ళకద్దుకున్నట్లు...

"నా సామి రంగ"...
ఆ కవితను కళ్ళకద్దుకోరా
పాఠకులు చదివిన పరవశించిపోరా...
కవిని తమ మనసులోనే
"ధీర్ఘాయుష్మాన్ భవాంటూ
దీవించరా..

నచ్చితే...కవితను
నలుగురికి షేర్ చేయరా...
మళ్ళీ చదువుకునేందుకు
సెల్లో భద్రంగా దాచుకోరా...
సంతోషంతో స్పందించి
అభినందించరా
అప్పుడు కవి గాలిలో తేలిపోడా...
సంతోష సాగరంలో మునిగితేలడా...

ఔను ఓ ప్రియ మిత్రులారా
ఒక కవితను చదివి
తక్షణమే స్పందిస్తే కవిని అభినందిస్తే
పోయేదేముంది చెప్పండి...?
మరో "కొత్త కవితకు
జన్మనివ్వడం" తప్ప.



రచన:
కవిరత్న
సాహిత్య ధీర
సహస్ర కవి భూషణ్
పోలయ్య కవి కూకట్లపల్లి
అత్తాపూర్ హైదరాబాద్

## శిశుర్వేత్తి పశుర్వేత్తి..

### తెలుగు సినిమాకి పరశువేది..

తొంబై మూడేళ్ల కళాతపస్వి
మరో సప్తపది పూర్తి చేసి సెంచరీ
కొట్టాలని కోరుకుంటున్న తరుణంలో
మూడేళ్ల క్రితం ఇదే రోజున
వెళ్ళిపోయారు.
ఆయన సినిమాలు చూస్తూ
పెరిగాము.. సినిమా అంటే
ఇలా ఉండాలని తెలుసుకున్నాం.
సినిమాతో ముడి వేసుకున్న
ప్రేమబంధం ఆయనది..
కళాత్మక చిత్రం ఆయనకు
శంకరాభరణం..
మనిషి నిలువెత్తు ధనం
సంపాదించినప్పటికీ
దొరకని కీర్తి
ఆ ధన్యమూర్తిది..

కాశీనాథుని వారింట
పుట్టిన చిరయశశ్వి
జనం నాడి
పట్టిన కళాతపస్వి..
సినిమా ఆయన చిరునామా..
కళాఖండాలకు
ఈ విశ్వనాధుడే తెరనామా..
ఆయన లోగిలి
కళాసరస్వతి చరణం..
శంకరాభరణం..!

సినిమా బాగుందిరా..
సొమ్ములు రావు..
అలాంటి టాక్ పై అటాక్ చేసి
కళాత్మక సినిమాలకు కలెక్షన్ల వర్షం
కురిపించిన దర్శకబ్రహ్మ..

ఇది అవార్డు మూవీరా..
పెట్టుబడి వెనక్కి రాదు..
ఇలాంటి మాటలకూ స్వస్తి చెప్పించి
నిర్మాతలకు
డబ్బుల మూటలు అప్పజెప్పిన
ఆయన సినిమాలే ఏడిద వారి
నట్టింట పూర్ణోదయం..
తెలుగుతెరకు శుభోదయం..!

సినిమాని పరిశ్రమగా పూజించి
షూటింగుల్లో ఖాకీ దుస్తులు
ధరించిన శ్రమజీవి..
తెలుగు సినీరంగానికి
ఆదుర్తి అందించిన స్వాతిముత్యం..
నిర్మాతల పాలిట ఆపద్బాంధవుడు..
స్వయంకృషి తో ఎదిగిన
దర్శక రుషి..
క్లాప్ కొట్టడమే శుభసంకల్పం..
దర్శక వాల్మీకిలా
ఆవిష్కరించాడు ఓ సీత కథ..!

సంగీత కళాకారుడు కాకపోయినా
విశ్వనాధుడు
గొప్ప పాటల విరించి..
ఆయన ప్రతి సినిమా
అద్భుత గీతాల మరీచి..
ఆయన సినిమాల్లో పాటలు
మండుటెండలో సిరివెన్నెల..
స్వరజ్ఞానం లేని కూనిరాగాలకూ
సమకూర్చు శృతిలయలు..
ఆయన తీసిన
సినిమాలలో పాటలే
విజయాల
సూత్రధారులు..!


కళాతపస్వి బాణి..
కళాత్మక చిత్రాలకు
చెల్లెలికాపురం తో
పడిన బోణి..
తెలుగు సినిమాకి విశ్వనాథుడు
సింగారించిన
కళాఖండాల నీలవేణి..
తులసిగా మారిన
మంజుభార్గవి
అనే పూబోణి
శంకరశాస్త్రి కుమార్తె శారద గా
పరిచయమైన రాజ్యలక్ష్మి
అనే అలివేణి..
ఆయన ప్రతి సినిమాలో నాయిక
కళల పట్టపురాణి..!

అసభ్యతకు తావులేని రసరమ్యత..
స్వాతిముత్యంలో
జలపాతంలో హిమపాతంలా
రాధిక స్నానం..
సాగరసంగమంలో జయప్రద అభ్యంగనం...
ఎబ్బెట్టుగా అనిపించని
మన్మధబాణం..
అదే కళాతపస్వి వశీకరణం..
అవార్డు చిత్రాల తోరణం..
తెలుగు వాకిళ్ళలో
కళాఖండాల పచ్చతోరణం..!

మొత్తానికి విశ్వనాథుని రాక
తెలుగు చిత్రరంగానికి ఏరువాక..
సంప్రదాయ సినిమాలకు శుభలేఖ..
పులకించిన జననీ జన్మభూమి

ఇన్నిన్ని గొప్ప అనుభూతులను పంచిన
ఓ కళాతపస్వీ..
నీ వైభోగమును స్తుతిస్తూ
ఓ కవిత
రాసే భాగ్యం..
దొరకునా ఇటువంటి సేవ..
నీ పద రాజీవముల జేరు
నిర్వాన సోపానమధి రోహణము
సేయు త్రోవ..
రాగాలనంతాలు
నీ కళారూపాలు..
భవరోగ తిమిరాలు
పోగార్చు దీపాలు..
నా ప్రాణ దీపమై
నాలోని జీవమై
నిను గొల్చువేళ మహానుభావా
మహానుభావా...!

**ఎలిశెట్టి సురేష్ కుమార్**
9948546286
7995666286



# అన్నవరం సత్యదేవుని సన్నిధిలో "కోటి తులసి పత్రి పూజ"



**నవతరం, అన్నవరం**

అన్నవరం శ్రీ స్వామి వారి సన్నిధిలో కోటి తులసి పత్రి పూజ నిర్వహించేందుకు శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం నందు పిబ్రవరి 6 నుంచి 15వ తేదీ వరకూ సత్యదేవునికి కోటి తులసి పత్రి పూజలు నిర్వహించనున్నట్లు ఈఓ వేంద్ర త్రినాధరావు పేర్కొన్నారు. వైదిక కమిటీ వారి సూచనల ప్రకారము రాష్ట్రం సస్యశ్యామలముగా ఉండుటకుగాను మరియు పాడి పంటలవృద్ధి, అన్న సమృద్ధి, ద్రవ్య, ధన సమృద్ధి, పుత్ర, పౌత్రాభివృద్ధి కొరకు మరియు లోక కళ్యాణార్థం శ్రీ స్వామివారి సన్నిధిలో "కోటి తులసి పత్రి పూజను" మాఘ బహుళ పంచమి, శుక్రవారము నుండి మాఘ బహుళ త్రయోదశి, ఆదివారము వరకు నిర్వహించుటకు నిర్ణయించామన్నారు. భక్తులంతా ఈ పూజలలో పాల్గొని పునీతులు కావాలని విజ్ఞప్తి చేసారు. ఈ పూజలు భక్తుల భాగస్వామ్యంతో నిర్వహించడం జరుగుతుందన్నారు. పూజలలో పాల్గొనగోరే భక్తులు ఒక్కరోజు ఖర్చుగా 50వేల రూపాయలు చెల్లించి ఉభయదాతలు ప్రత్యక్షంగా ఒకరోజు పూజలలో పాల్గొ నవచ్చుననీ, అంతేగాక పూజలు జరిగే 10 రోజుల పాటు వారి కుటుంబ సభ్యుల గోత్ర నామాలు పూజల యందు పండితులచే చదివించి పూజలు ముగిసాక దంపతులకు సత్యదేవుని శేషవస్త్రం, రవికల వస్త్రం,ఫొటో, ప్రసాదం, కుంకుమ, అక్షింతలు అందజేస్తామన్నారు. భక్తులకు పరోక్షంగా కూడా ఈ పూజలు నిర్వహించబడ తాయన్నారు. 1500/- రూపాయలు చెల్లించిన ఉభయదాతలకు 10 రోజుల పాటు పూజలలో వారి గోత్రనామాలు చదివించి పోస్టల్ ద్వారా స్వామివారి ప్రసాదం, కండువా, రవికల వస్త్రం, కుంకుమ, అక్షింతలు పంపించడం జరుగుతుం దన్నారు. వీటితో పాటు తులసి పత్రిని కూడా భక్తుల నుండి సేకరించడం జరుగుతుందని, ప్రతీ రోజూ పూజకు 40 బస్తాల తులసిపత్రి అవసరమవుతుందని, అందజేసిన భక్తుల పేరున ఆరోజు పూజ జరుగుతుందన్నారు.కోటి తులసి పత్రి పూజ 10 రోజులపాటు నిర్వ హించిన అనంతరం ఆఖరిరోజు ఆదివారం రుద్రహోమంతో సంపూర్ణమవుతుందన్నారు. ఉదయం 8 గంటల నుండి హోమం ప్రారంభమై 11 గంటలకు పూర్ణాహుతితో రుద్రహోమం పూర్తవుతుందన్నారు.

# విధ్వంసకాండకు నిదర్శనం కూటమి ప్రభుత్వం

## లడ్డు నివేదికను పక్కదోవ పట్టించేందుకు ఈ హింసకాండ



(నవతరం - మండపేట)

ప్రపంచవ్యాప్తంగా భక్తులు కలిగిన తిరుమల వెంకటేశ్వర స్వామి వారి ప్రసాదమైన తిరుమల లడ్డుపై జంతు కొవ్వులు కలిసాయని అసత్య ప్రచారాలు చేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని మండపేట పట్టణ వైసిపి అధ్యక్షులు పిల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణితో కలిసి టౌన్ పోలీస్ స్టేషన్ లో సోమవారం మధ్యాహ్నం ఫిర్యాదు ఇచ్చారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి మీడియాతో మాట్లాడుతూ కలియుగ దైవంగా భావించే వెంకటేశ్వర స్వామి వారి ప్రసాదమైన లడ్డులో జంతువులు కొవ్వు కలిసాయని కూటమి నాయకులు ప్రచారాలు చేశారన్నారు. సీట్ సిబిఐ ఇచ్చిన నివేదికలో ఎటువంటి జంతు కొవ్వులు కలవలేదనీ నివేదిక ఇచ్చినప్పటికీ కూడా కూటమీ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై బురద చెల్లే ప్రయత్నం గా ఫ్లెక్సీలు ఏర్పాటుచేసి విద్వేషకాండను సృష్టిస్తున్నారని ఆరోపించారు. ఇటువంటి ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. సంక్షేమాన్ని గాలికి వదిలేసి దేవుడిని సైతం రాజకీయ లబ్ధి కోసం వాడడం ఎంతవరకు సమంజసం అన్నారు. వైసిపి పట్టణ అధ్యక్షులు పిల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పుడు నుండి హింసాకాండకు తెరతీసిందని పేర్కొన్నారు. సీట్ ఇచ్చిన నివేదికను పక్కదోవ పట్టించేందుకు అంబటి రాంబాబు, జోగిరమేష్‌లపై దాడులని ఇలాంటి చర్యలకు పాల్పడితే భవిష్యత్తులో ప్రతి చర్యలకు తాము వెనకాడ బోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ వైసిపి టౌన్ కన్వీనర్ పిల్లి శ్రీనివాస్, కౌన్సిలర్, కౌన్సిల్ విప్ పోతంశెట్టి ప్రసాద్, షేక్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షేక్ అలీఖాన్ బాబా, జంగమ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మీగడ శ్రీనివాస్, వైస్సార్సీపీ నాయకులు జొన్నపల్లి సత్తిబాబు, ముక్కా దాలియ్య, కోళ్ళ శ్రీను, అన్యం ప్రసాద్, పిల్లా వీరబాబు, బిళ్లకుర్తి అంజి, వెల్ల బేబీ కేదార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్జీవో అసోసియేషన్ జిల్లా శాఖ నూతన కార్యవర్గం ఎన్నిక

(నవతరం-అమలాపురం )




అమలాపురం కాటన్ అతిథి గృహంలో సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎన్జీవోస్ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి దేవరపల్లి శాంతికుమార్ అధ్యక్షత వహించారు.జిల్లాకు చెందిన 65 స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హాజరై కోనసీమ జిల్లా తొలి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ జిల్లా శాఖ అధ్యక్షురాలిగా స్నేహిత స్వచ్ఛంద సేవా సంస్థ అధినేత కుంచే స్వర్ణలత అమలాపురం ఉపాధ్యక్షునిగా యల్లమిల్లి నాగ సుధా కొండలరావు (ఆజాద్ ఫౌండేషన్),అమలాపురం,ప్రధాన కార్యదర్శిగా దేవరపల్లి శాంతికుమార్ (మరియమ్మఎడ్యుకేషనల్ సొసైటీ అమలా పురం), జనరల్ సెక్రటరీగా పాలగుమ్మి వెంకటకృష్ణ (రావి ఫౌండేషన్ అయినవిల్లి), కోశాధికారిగా పొలమూరు మౌనలను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. అదేవిధంగా కార్యవర్గ సభ్యులుగా పుణ్యమంతుల రజిని (మాతా రమాబాయి అంబేద్కర్ ఫౌండేషన్ భట్నవిల్లి),విప్పర్తి హరీష్ (ఆపద్బాంధవన్ ఫౌండేషన్పి.గన్నవరం), మారే సుబ్బయ్య (ప్రతిభావంతుల కలయిక రావులపాలెం), గోడపాటి శ్రీను (జనకల్యాణ్ వెల్ఫేర్ సొసైటీ)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కార్యక్రమానికి నల్లా చారిటబుల్ ట్రస్ట్ అధినేత నల్లా పవన్ కుమార్ముఖ్యఅతిథిగా హాజరైమాట్లాడారు. జిల్లాలోని స్వచ్ఛంద సంస్థలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.నూతన కార్యవర్గం జిల్లాలోని అన్ని సేవా కార్యక్రమాలకు, అధికార కార్యక్రమాలకు స్వచ్ఛంద సంస్థలను భాగస్వాములను చేయడం, అదేవిధంగా సేవా భావంతో ముందుకు వెళుతు న్నటువంటి స్వచ్ఛంద సంస్థలకు ప్రభుత్వం తగిన గుర్తింపు ఇవ్వాలని ఈ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు,

# టూరిజం కౌన్సిల్ జిల్లాస్థాయి కమిటీ సమావేశం

( నవతరం- అమలాపురం)

కోనసీమ ప్రాంతం ప్రకృతి రమణీయతకు పెట్టింది పేరని ఆ దిశగా కోనసీమ టూరిజంప్లాన్‌లో హోటల్స్, రెసార్టులు, వాటర్ స్పోర్ట్స్ వంటి మౌలిక సదుపాయా ల అభివృద్ధి చేసేందుకు పెట్టుబడిదారులను ఆకర్షిం చడంలో పర్యాటక శాఖ కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు టూరిజం కౌన్సిల్ జిల్లా స్థాయి కమిటీ సమావేశం సభ్యులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించి పలు అభివృద్ధి, కార్యాచరణ ప్రణాళి కలు అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కోనసీమ టూరిజం ప్లాన్ లో పెట్టుబడిదారుల పాత్ర ఎంతో ముఖ్యమని,ఏపీ పాలసీ ప్రకారశీ అభివృద్ధికి కోనసీమ ప్రాంతం ఎంతో అనువైనదన్నారు. జిల్లాలో 5 ప్రధాన దేవాలయాలు టెంపుల్ టూరిజం ప్లానుకు ఫీజిబిలిటీ అధ్యయనాలు పూర్తి కాబడి ఈ నెలాఖరుకు డిపిఆర్లు సిద్ధమవుతాయన్నారు. పాసర్లపూడి గెస్ట్ హౌస్ నిర్వహణకు టెండర్లు పిలవాలన్నారు. హోమ్ ఇస్తే యాజమాన్యాలు డెవలపర్స్ తో అగ్రిమెంట్లు టూరిజం శాఖ మధ్యవర్తిత్వంతో కుదుర్చుకోవాలన్నారు. కోనసీమ జిల్లాలో ఉన్న అన్ని లాకుల వద్ద డ్రాగన్ పడవల పోటీలు నిర్వ హించేందుకు గల అవకాశాలపై అధ్యయనం చేయాలని సూచించారు. ఇరిగేషన్ కాలువలు సమీపంలో ఉన్న కట్టడాలను గుర్తించి వాటి స్థితిగతుల నివేదిక రూపొందించి ఈ నెల 15వ తేదీలోగా సమ ర్పించాలన్నారు. వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం వద్ద ఉన్న భూములను పర్యాటక హబ్బుగా తయారు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక శాఖలతో ఒప్పందం కుదిరిచ్చేందుకు చర్యలు చేపడతామన్నారు. రాజోలు మండలం రామరాజు లంక వద్ద 50 ఎక రాలు భూమికి మ్యాపు లు జియో కోఆర్డినేట్స్ తో సహా వివరాలు సేకరించి సీసీ ఎల్ఏ కు ఏపీ టూరిజంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కు నివేదిక సమ ర్పించి అభి వృద్ధికి చర్యలు చేపడతామన్నారు. టెంపుల్ టూరిజం బీచ్ టూరిజం లాకుల వద్ద డ్రాగన్ పడవల పోటీలు ప్రకృతి సౌందర్యం రమణీయతను ఆస్వాదించేందుకు వీలుగా టూరిజం అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలు గూర్చి సమీక్షిం చారు.కోనసీమ జిల్లా టూరిజం అభివృద్ధికి ఆలయాలు, బీచ్‌లు, డ్రాగన్ పడవల పోటీలు, ప్రకృతి



సౌందర్యం ప్రధాన ఆకర్షణ నిలుస్తుంద నడం లో ఎంత మాత్రం అతిశయోక్తి లేదన్నారు. ఏకీకృ తంగా అభివృద్ధి చేస్తే జిల్లా ఆర్థిక, ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. 93 కి.మీ. తీర ప్రాంతాన్ని ఇన్వెస్టర్లకు అందించి,శుభ్రత, భద్రత, పార్కింగ్ సదుపా యాలు ఏర్పాటు చేసి సుండెస్ వ్యూస్ ప్రమోట్ చేయాలన్నారు.డ్రాగన్ పడవల పోటీలు లొల్ల లాకులు, గోదావరి డెల్టా వద్ద సంక్రాంతి, గోదావరి ట్రోఫీ పోటీలను ఇంట ర్నేషనల్ లెవెల్‌కు మార్చి లైవ్ స్ట్రీమింగ్ చేయాలన్నారు. ఆహ్లా దకర ప్రకృతి సౌందర్యంతో పాటుగా గోదావరి బ్యాక్ వాటర్స్, మడ అడవులను విస్తృతంగా పెంచుతూ ప్రకృతి విప త్తులను తట్టుకునే దిశగా పటిష్ట మైన చర్యలను చేప ట్టాలన్నారు ఈ చర్యలతో కోనసీమ టూరిజం హబ్‌గా మారెందుకు అవకాశాలు వస్తాయన్నారు హోమ్ స్టే ల ద్వారా పూర్వపు వారసత్వ సంస్కృతి సాంప్రదాయ అనుభూతిని పర్యాట కులకు అందించేందుకు జిల్లా వ్యా ప్తంగా 23 హోమ్ స్టేలను గుర్తిం చడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిశాంతి, ఆర్డీవో పి శ్రీకర్, జిల్లా పర్యటక శాఖ అధికారి అన్వర్, జిల్లా అట వీశాఖ అధికారి ఎంవి ప్రసాద్ రావు, అయినవిల్లి ఈవో సత్య నారాయణ రాజు అప్పన్నపల్లి ఈవో రాంబాబు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల చిత్రహింసలపై కలెక్టర్, ఎస్పీకి బాధితుల ఫిర్యాదు

(నవతరం - కొత్తపేట)



కొత్తపేట పోలీస్ సిబ్బంది తమపై చిత్రహింసలు చేశారని ఆరోపిస్తూ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం, గంటిగ్రామం పెద్దపేట గ్రామానికి చెందిన నక్కా రామకళ్యాణ్, కరుపోతు విశాల్, మానేపల్లి నానిబాబు శుక్రవారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీని కలిసి ఫిర్యాదు చేశారు. జనవరి 2, 2026 సాయంత్రం తమను అక్రమంగా అరెస్టు చేసి, గాయాలతో ఉన్నప్పటికీ వైద్య సహాయం అందించకుండా కొట్టారని, ప్రాణహాని బెదిరింపులు చేశారని వారు ఆరోపించారు. అనంతరం ఆలమూరు పోలీస్ స్టేషన్‌కు తరలించి రాత్రంతా వేధించారని, అనుమానాస్పద ద్రవాన్ని బలవంతంగా తాగించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. గాయాలతో ఉన్నప్పటికీ చికిత్స అందకుండా చేసి తప్పుడు కేసుల్లో రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, సంబంధిత ఎస్ఐ, సీఐ, డీఎస్పీలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వీసీకే పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొంతు రమణ బాధితుల తరపున కోరారు.

# ముమ్మిడివరప్పాడు-గోపాలపురం గ్రామాల్లో టీడీపీ సమావేశం

(నవతరం- రావులపాలెం)



రావులపాలెం మండలంలోని ముమ్మిడివరప్పాడు, గోపాలపురం గ్రామాల్లో సోమవారం తెలుగుదేశం పార్టీ సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆదేశానుసారం ముమ్మిడివరప్పాడు గ్రామ పార్టీ అధ్యక్షుడు అడపా పార్థసారథి, గోపాలపురం అధ్యక్షుడు అధికార నాగేశ్వరరావు (నాగు) అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎన్డీఏ కూటమి పాలనలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సభ్యులు ప్రశంసించారు. స్థానిక సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కనుగొనాలని నిర్ణయించారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ తీర్మానం ఆమోదించారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బూత్ కన్వీనర్లు మైగాపుల బాబ్జీ, పులిదిండి భీమరాజు ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో రావులపాలెం మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి ప్రసాద్, గుత్తుల రాంబాబు, జక్కంపూడి బాలాజీ, కాసా సాగర్, మాసాబత్తుల ఆనందరావు, మైగాపుల గురవయ్య నాయుడు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశంలో ఒక్కొక్కరి తలపై..రూ.1.34 లక్షల అప్పు!

నవతరం, పల్నాడు (గుంటూరు జిల్లా)..

దేశంలోని 147 కోట్ల మంది జనాభాలో ప్రతి ఒక్కరిపై ఈ ఏడాది మార్చి నాటికి రూ.1.34 లక్షల అప్పుంది. ఇది వ్యక్తులు చేసిన అప్పు కాదు! కేంద్ర ప్రభుత్వం తీసుకున్న రుణం!!. అయినప్ప టికీ.. ఈ సంవత్సరం(2026-27) కూడా భారీ స్థాయిలో అప్పులు చేయాల్సి వస్తోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.14.61 లక్షల కోట్ల అప్పులు చేసిన కేంద్రం.. రాబోయే ఆర్థిక సంవత్సరానికి ఏకంగా రూ.17.2 లక్షల కోట్ల రుణాలు తీసుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తీసుకున్న రుణానికి 17 శాతం ఎక్కువ కావడం గమనార్హం. 2026-27 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం రూ.53.47 లక్షల కోట్లకు బడ్జెట్ ప్రవేశ పెట్టింది. ఇందులో మార్కెట్ నుంచి మొత్తం రూ.17.2 లక్షల కోట్లు సేకరించాల్సి ఉందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల వెల్లడించారు. 2025-26 సవరించిన అంచనాల ప్రకారం కేంద్రం మొత్తం అప్పులు రూ.1,97, 18,016 కోట్లు కాగా.. మార్చి 2027 నాటికి ఇది 2,14,82,050 కోట్లకు చేరనుంది. ఇక జీడీపీలో రుణ నిష్పత్తిని 55.6 శాతానికి తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. వాస్తవానికి ఈ నిష్పత్తి 2019లో 50 శాతంలోపే ఉంది. ఇక తాజాబడ్జెట్‌లో జీడీపీలో ద్రవ్యలోటును 4.3 శాతంగా అంచనా వేశారు.

# నేడు మండపేటలో కృష్ణం వందే జగద్గురుమ్

(నవతరం - మండపేట)

తూర్పు గోదావరి జిల్లా మండపేటకు చెందిన సంకా నారాయణ రావు అంజరాజకుమారి చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఆర్య వైశ్య సంఘం స్పందన సాహితీ సంస్కృతిక సేవా సంస్థ పర్యవేక్షణలో నేడు మండపేటలో కృష్ణం వందే జగద్గురుమ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత, గీతా గాన గంధర్వుడు భగవద్గీతా ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ ఎల్.వి.గంగాధర శాస్త్రిచే



భగవద్గీతలోని కర్మ - భక్తి జ్ఞాన గానయజ్ఞం భగవద్గీత లైవ్, రికార్డెడ్ విజువల్స్ షో నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ నెల 3 మంగళవారం సాయంత్రం 5:00 గం.లకు మండపేట బస్ స్టాండ్ శ్రీసూర్య కన్వెన్షన్ హాల్‌లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వా హకులు తెలిపారు. ఈ కార్యక్రమంకు ప్రజలు తరలి విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు.

# కొత్తపేట సబ్ డివిజన్‌లో సెక్షన్ 30 అమలు

**- నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు**

**- డీఎస్పీ సుంకర మురళి మోహన్**

(నవతరం- కొత్తపేట)

కొత్తపేట సబ్ డివిజన్ పరిధిలో ఈనెల 1వ తేదీ నుంచి 28వ తేదీ వరకు సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని డీఎస్పీ సుంకర మురళీ మోహన్ తెలిపారు. సబ్ డివిజన్ పరిధిలో ఉన్న ఆత్రేయపురం, ఆలమూరు, రావులపాలెం, కొత్తపేట, అయినవిల్లి, అంబాజీపేట, పి.గన్నవరం, నగరం, రాజోలు, మల్కిపురం, సఖినే టిపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న గ్రామాల్లో ఇది



వర్తిస్తుందని స్పష్టం చేసారు. దీని ప్రకారం ముందస్తు అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీలు, ఊరేగింపులు వంటివి జరపడానికి వీల్లేదని, ముందుగా అనుమతి పొందాల్సి ఉంటుందని చెప్పారు. ఈ విషయాన్ని గమనించి శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా తీసుకుంటున్న చర్యలకు అందరూ సహకరించాలని డీఎస్పీ కోరారు. నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ముగిసిన ఉచిత ఆక్యూ ప్రెషర్ చికిత్స శిబిరం

నవతరం, పరవాడ

మండలం పవర్ సిటీలో గల సద్గురు పాదుకా క్షేత్రం నందు శ్రీ శిరిడి సాయి సేవా ట్రస్ట్ 33వ వార్షికోత్సవము సందర్భంగా ఫిబ్రవరి 1,2 తేదీలలో ఆయుష్ పునరుజ్జీవ వైద్య కేంద్రం చైర్మన్ వైద్యరత్న డాక్టర్ దేవరపల్లి శ్రీనివాసరావు బృందంచే ఉచిత హెల్త్ చెకప్ హెల్త్ కన్సల్టెన్సీ మరియు ఆక్యుప్రెజర్ చికిత్సలు నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 150 మంది సేవలో ఉపయోగించుకున్నారు. ట్రస్టు సత్సంగశీలో భాగంగా మనసా శీప్రదాయం ఆరోగ్యం పరిరక్షణపై డా.శ్రీనివాస్ ఆరోగ్య సూచనలు తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్టు వ్యవస్థాపకులు శ్రీ పూర్ణ చంద్రరావు గురువుగారు చేతుల మీదుగా సత్కారం చేసి జ్ఞాపికను అందచేశారు. ఈ శిబిరంలో హెల్త్ కన్సల్టెంట్ డాక్టర్ ఆదిత్య రంగనాథ్, డైట్ అండ్ న్యూట్రిషనిస్ట్ డాక్టర్ ప్రత్యూష, డాక్టర్ చాందిని మరియు అమృత పాల్గొని సేవలందించారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి మరోసారి ప్రభుత్వానికి వినతులు

## ఫెడరేషన్ సభ్యత్వానికి విశేష స్పందన

## రేపటితో ముగియనున్న గడువు



నవతరం, విశాఖపట్నం

రాష్ట్ర వ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టులు పెండింగ్ సమస్యలు పరిష్కారానికి మరోసారి ప్రభుత్వానికి వినతులు సమర్పించనున్నట్లు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి (ఎన్ఎజె)ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు గంట్ల శ్రీనుబాబు విశాఖ జిల్లా అధ్యక్షులు పి.నారాయణలు తెలిపారు. ఈ మేరకు సోమవారం విశాఖ జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో ఉన్న ఏపీ ఎన్జీవో హోంలో పలువురు వర్కింగ్ జర్నలిస్టులకు నూతన సభ్యత్వ రెన్యువల్స్ కార్డులు వీరు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య సభ్యులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ తొలి విడతగా అక్రిడేషన్లు, ఇళ్ల స్థలాలు, పెన్షన్లు, హెల్త్ ఇన్సూరెన్స్, ప్రమాద బీమా, వివిధ కమిటీల్లో జర్నలిస్టు సంఘాలకు అవకాశం కల్పించడంతో పాటు మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని 11 డిమాండ్లతో వినతి పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి.. ఉప ముఖ్యమంత్రి మంత్రి నారా లోకేష్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులకు. ఉన్నతాధికారులకు. వినతులు సమర్పించడం జరిగిందన్నారు. అయితే అందులో చాలా అంశాలు ఏళ్లు గడుస్తున్న కార్యరూపం దాల్చలేదన్నారు. కాబట్టి రాష్ట్ర కార్యవర్గం ద్వారా తక్షణమే మరోసారి వినతులు సమర్పించాలని నిర్ణయించామన్నారు వీలైనంత త్వరగా ఈ కార్యక్రమం పూర్తి చేస్తామన్నారు.

ఈసమా వేశంలో విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసరావు, బ్రాడ్ కాస్ట్ కార్యదర్శి కింతాడ మదన్, వివిధ ప్రాంతాలకు చెందిన జర్నలిస్టు మిత్రులు పాల్గొన్నారు.

**రేపటితో ముగియనున్న సభ్యత్వం గడువు**

**ఒకే యూనియన్‌కు పరిమితం కండి**

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్, ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్, ఏపీ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్‌ల విశాఖ జిల్లా సభ్యులు బుధవారం సాయంత్రంలోగా తమ కార్డులు రెన్యువల్ చేసుకోవాలని అలాగే నూతన సభ్యత్వం స్వీకరించాలని యూనియన్ నాయకులు గంట్ల శ్రీనుబాబు, పి నారాయణ, జి.శ్రీనివాసరావులు కోరారు... అన్ని ప్రాంతాలకు సంబంధించిన వారు విశాఖ జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ఏపీ ఎన్జీవోహంలో సభ్యత్వ కార్డులు బుధవారం సాయంత్రంలోగా స్వీకరించాలన్నారు. ఈనెల 28 నుంచి.. ఫెడరేషన్ నిర్వహిస్తున్నసభ్యత్వానికి విశేష స్పందన లభిస్తుందన్నారు.. అలాగే ఇతర యూనియన్లలో సభ్యత్వం కలిగి ఉంటే అటువంటివారు తమ వద్ద గుర్తింపు కార్డులు తీసుకోవాల్సిన అవసరం లేదన్నారు. తమ యూనియన్ నియమ నిబంధనల ప్రకారం ఒకే యూనియన్ లో కొనసాగాలని వీరు స్పష్టం చేశారు..



# ప్రభుత్వ అర్జీలకు కాలపరిమితిలోగా తప్పనిసరి పరిష్కారం

## పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్‌లో ప్రజల నుంచి అర్జీల స్వీకరణ



( నవతరం- రాజమహేంద్రవరం)

ప్రతి ప్రజా సమస్య అర్జీని కాలపరిమితిలోగా తప్పనిసరిగా పరిష్కరించాల్సిందేనని ఇంచార్జి జిల్లా కలెక్టర్ / జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన పీజీఆర్ఎస్ మరియు రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలను ఆమె స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి అర్జీకి తప్పనిసరిగా అక్నాలెడ్జ్‌మెంట్ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర స్థాయి సగటు కంటే ముందే అర్జీలను పరిష్కరించే దిశగా జిల్లా యంత్రాంగం కృషి చేయాలని, ఇందుకు సంబంధించిన స్పష్టమైన మార్గదర్శకాలు ఇప్పటికే జారీ చేయడం జరిగిందని తెలిపారు.

ప్రజలు తాము సమర్పించిన అర్జీల పరిష్కార ప్రక్రియను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు 1100 నంబర్‌కు ఫోన్ చేసి తమ అర్జీల యధార్థ స్థితిని తెలుసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ అం శంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని క్షేత్ర స్థాయి అధికారులకు దిశానిర్దేశం చేశారు.

అర్జీల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా సంబంధిత శాఖల అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని, ప్రతి అర్జీపై క్షుణ్ణంగా పరిశీలన చేసి స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని సూచించారు. పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ వేదికలను ప్రజలకు మరింత ప్రయోజనకరంగా మార్చాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ (ప్రొబేషనరీ) కృష్ణ చైతన్య, జిల్లా రెవెన్యూ అధికారి టి.సీతారామమూర్తి, ఆర్డీవోలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఇతర జిల్లా అధికారులు, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# బాల వివాహ రహిత తూర్పుగోదావరి జిల్లాగా మారాలి

## విస్తృత ప్రచారంతో బాల్య వివాహాల నిర్మూలనకు కృషి

## జెండా ఊపి ప్రచార రథాన్ని ప్రారంభించడం జరిగింది

## జిల్లా ఇంచార్జి కలెక్టర్ వై.మేఘా స్వరూప్

(నవతరం- రాజమహేంద్రవరం)

భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బాల వివాహ్ విముక్త్ భారత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనే లక్ష్యంతో జిల్లాలో చేపట్టిన అవగాహన ప్రచార కార్యక్రమాలు ప్రజల్లోకి విస్తృతంగా చేరాలని జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ మేఘ స్వరూప్ పిలుపు ఇచ్చారు. జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ (జ=ాఖీ), జిల్లా బాలల పరిరక్షణ విభాగం, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ (జీ=జ) సంస్థల సహకారంతో నిర్వహిస్తున్న బాల వివాహ్ విముక్త్ భారత్ ప్రచార రథాన్ని సోమవారం తూర్పుగోదావరి జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. అంతకు ముందు గోడప్రతులను ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ అధికారి కృష్ణ చైతన్య, డిఆర్వో సీతారామ మూర్తి, ఐసిడిఎస్ పిడి టి శ్రీదేవి తదితరులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల నివారణపై రూపొందించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేఘా స్వరూప్ మాట్లాడుతూ, బాల్య వివాహాలు పిల్లల భవిష్యత్తును నాశనం చేయడమే కాకుండా వారి ఆరోగ్యం, విద్య, సామాజిక అభివృద్ధిపై తీవ్ర ప్రభావం చూపుతాయని తెలిపారు. బాల్య వివాహ రహిత తూర్పుగోదావరి జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలన్నారు. ఫిబ్రవరి 2 నుంచి 13వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా ఈ అవగాహన ప్రచారం కొనసాగుతుందని పేర్కొన్నారు.

బాల్య వివాహం చట్టపరమైన నేరమని, బాల్య వివాహ నిషేధ చట్టం--2006 ప్రకారం అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు పూర్తి కాకుండా వివాహం చేయడం నేరమని వివరించారు. బాల్య వివాహాలు నిర్వహించినట్లయితే రెండేళ్ల జైలు శిక్షతో పాటు లక్ష రూపాయల జరిమానా విధించబడుతుందని తెలిపారు. “రండి... మనందరం కలిసి బాల్య వివాహాలను మూలాల నుంచే నిర్మూలిద్దాం” అని మేఘా స్వరూప్ పిలుపునిచ్చారు.



ఈ ప్రచార రథం ద్వారా బాలికల విద్య ప్రాధాన్యత, చదువు పూర్తిచేయడం వల్లే మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందన్న అవగాహనతో పాటు, తల్లిదండ్రులు మరియు సంరక్ష కులు బాల్య వివాహాల దుష్పరిణా మాలను గుర్తించి బాధ్యతగా వ్యవహరిం చాల్సిన అవసరాన్ని ప్రజలకు తెలియ చేయడం ముఖ్య ఉద్దేశ్యం అని పేర్కొన్నారు. బాలికలు, బాలురు ఇద్దరికీ సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరంపై కూడా సమాజంపై ఉందని, అందులో భాగంగా చట్టాలు, శిక్షలు పై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు, మహిళా సంఘాలు, స్వయం సహాయక సంఘాలు, విద్యాశాఖ, పోలీస్ శాఖల సమన్వయంతో ఈ ప్రచారాన్ని మరింత ప్రభావవం తంగా నిర్వహిస్తామన్నారు. ప్రత్యేకంగా పాఠశాలలు, కళాశాలలు, గ్రామ సభలు, వార్డు సమావేశాల ద్వారా బాల్య వివాహాల నివారణపై చర్చలు జరగాలని సూచించారు. బాల్య వివాహాలపై సమాచారం అందిన వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 లేదా పోలీస్ 112కు సమాచారం ఇవ్వాలని, ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. పిల్లల బాల్యం చదువు, కలలు, భవిష్యత్తు కోసం ఉండాలి... పెళ్లిళ్ల కోసం కాదని ఆమె పేర్కొన్నారు. ఈ ప్రచార వాహనం జిల్లాలోని అన్ని మండలాల్లో దేవాలయాలు, చర్చిలు, మసీదులు, పెళ్లిళ్లు జరిగే ప్రదేశాలను సందర్శిస్తూ అవగాహన కల్పిస్తుందని, ముఖ్యంగా రాజమహేంద్రవరం డివిజన్ పరిధిలోని కడియం, రాజానగరం, కోరుకొండ, గోకవరం మండలాల గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తామని ఐసిడిఎస్ పిడి శ్రీదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ అధికారి కృష్ణ చైతన్య, డిఆర్వో సీతారామ మూర్తి, ఐసిడిఎస్ పిడి టి.శ్రీదేవి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఆర్ అనంతప్రదీప్, CRAF స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ బి రాజకుమార్, సంబంధిత శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. క్షేత్రస్థాయిలో ప్రభావవం తమైన ప్రచారంతో బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# స్కూల్ ఆటోలపై ఆర్‌టీఏ అధికారుల కొరడా

(నవతరం- రాజమహేంద్రవరం)

తూర్పుగోదావరి జిల్లాలో స్కూల్ పిల్లలను తరలిస్తున్న వాహనాలపై జిల్లాలో వివిధ ప్రాంతాల్లో సోమవారం రవాణా శాఖ అధికారులు వివిధ ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా పరిమితికి మించి స్కూల్ పిల్లలను తరలిస్తున్న మొత్తం 11 ఆటోలపై కేసులు నమోదు చేయగా, అందులో 7 ఆటోలను సీజ్ చేసినట్లు జిల్లా రవాణా అధికారి ఆర్. సురేష్ తెలిపారు. ఆటోలలో పరిమితికి మించి పిల్లలను ఎక్కించడం రోడ్డు భద్రతా నిబంధనలను స్పష్టంగా ఉల్లంఘించటమేనని ఆయన పేర్కొన్నారు. ఇటువంటి నిర్లక్ష్యపు రవాణా విధానాల వల్లే అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతూ, అమూల్యమైన ప్రాణ నష్టం సంభవిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక నుంచి జిల్లావ్యాప్తంగా తనిఖీలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని, నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే వాహనాలను సీజ్ చేస్తామని స్పష్టం చేశారు. కొంతమంది ఆటో డ్రైవర్లు అతివేగంగా, నిర్లక్ష్యంగా పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించుకుంటూ ప్రాణాలకు ముప్పు తెచ్చే విధంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. పిల్లలను స్కూల్‌కు పంపే తల్లిదండ్రులు కూడా వారి భద్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. ఇదే విషయంలో పాఠశాల యాజమాన్యానికి కూడా బాధ్యత ఉందని పేర్కొన్నారు.



**అవగాహన సందేశం**

పరిమితికి మించి ఆటోలలో పిల్లలను స్కూల్‌కు పంపడం వల్ల జరిగే ప్రాణ నష్టం పూడ్చలేనిది. చిన్న నిర్లక్ష్యం ఒక కుటుంబానికి తీరని దుఃఖాన్ని మిగులుస్తుందనీ డిటివో ఆర్.సురేష్ పేర్కొన్నారు.

**మన బాధ్యత – మన పిల్లల భద్రత**

ఆటోలలో పరిమితికి మించి పిల్లలు ప్రయాణించే సందర్భాల్లో ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని రవాణా శాఖ ప్రజలకు విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ తనిఖీల్లో జిల్లాలో వివిధ ప్రాంతాల్లో రవాణా శాఖ అధికారులు పాల్గొనడం జరిగింది.

# కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్టానికి తీవ్ర అన్యాయం

## కామన ప్రభాకరరావు ఆరోపణ

(నవతరం -మండపేట)

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ కామన ప్రభాకరరావు విమర్శలు చేశారు. ఈ సందర్భంగా కామన మాట్లాడుతూ ఎన్‌డిఏలో చంద్రబాబు కీలకంగా ఉన్నారన్నారు. అయినప్పటికీ రాష్ట్రానికి ప్రయోజనం గుండుసున్నగా ఎద్దేవా చేశారు. బాబు అండతో ప్రధానిగా నిలబడ్డ మోడీ ప్రతిసారి బడ్జెట్‌లో రాష్ట్రానికి చేస్తున్నది ఘరానా మోసమేనని విమర్శించారు. రూ 50 లక్షల కోట్ల బడ్జెట్‌లో ఈ సారి సైతం రాష్ట్రానికి మొండి చెయ్యి చూపారని విమర్శించారు. ఆంధ్రుల ఆత్మగౌరవానికి, రాష్ట్ర ప్రయోజనాలకు బడ్జెట్‌లో అనాపైస మందం విలువ లేదన్నారు. ఇది ఆంధ్రప్రదేశ్ ను దగా చేసిన బడ్జెట్ అన్నారు. 5 కోట్ల మంది ప్రజలను ఊరించి ఉసూరు మనిపించిన బడ్జెట్‌గా అభివర్ణించారు. అమరావతికి తిరిగి అప్పులే తప్ప ఆపన్నహస్తం అందించలేదన్నారు. వెనకబడిన ఉత్తరాంధ్రకు ఊతమివ్వలేదనీ దుయ్యబట్టారు. రాయలసీమకు మోసమే తప్ప చిల్లిగవ్వ దక్కలేదనీ పేర్కొన్నారు. జీవనాడి పోలవరానికి జీవం పోయలేదనీ విమర్శించారు. విభజన హామీల్లో ఒక్కదానికి పట్టింపులేదన్నారు. ప్రత్యేక హోదాపై ఊసే లేదనీ ఆరోపించారు.



విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై కనికరం కలగలేదన్నారు. కడప స్టీల్ వైపు కన్నెత్తి కూడా చూడలేదన్నారు.మెట్రో రైలు ప్రస్తావన లేదన్నారు. ఇండస్ట్రియల్ కారిడార్ల సంగతి తేల్చలేదనీ విమర్శించారు. పట్టుమని 10 పైసల మందం కూడా బడ్జెట్‌తో ప్రయోజనం లేదన్నారు. ఢిల్లీ తలదన్నే రాజధాని కడతామని అప్పులు అంటగట్టడం దుర్మార్గమని దుయ్యబట్టారు.

లక్ష కోట్లు ఖర్చయ్యే అమరావతికి ఏడిబి, జపాన్ బ్యాంకుల నుంచి రూ.15 వందల కోట్లు అప్పులిప్పిస్తే రాజధాని పూర్తవుతుందా అని ప్రశ్నించారు. గతేడాది అప్పుల కింద ఇస్తామని చెప్పిన రూ 15 వేల కోట్లలో ఒక్క రూపాయి అయినా ఇచ్చారా అంటూ నిలదీశారు. గ్యారెంటీ కింద అప్పులు అంటే ఎవరికి గ్యారెంటీ అని ప్రశ్నించారు. విభజన చట్టం ప్రకారం అమరావతి నిర్మాణం కేంద్రానిదే బాధ్యత అని తెలియదా అంటూ ప్రశ్నించారు. అప్పులు ఇస్తామని చెప్తే ఆంధ్రుల ఆత్మగౌరవం ఎప్పుడు పూర్త వుతుందన్నారు. ఇదేనా బీజేపీకి రాష్ట్రంపై ఉన్న చిత్తశుద్ధి అని నిలదీ శారు. పోలవరం ప్రాజెక్ట్‌కి తిరిగి తీరని అన్యాయం చేశారనీ ధ్వజమెత్తారు. ఎత్తు 45.72 మీటర్లకు పెంచాలని కోరినా బడ్జెట్‌లో తిరిగి పెడచెవిన పెట్టారన్నారు. కేవలం రూ 3 వేల కోట్లు మాత్రమే ఇచ్చి ఇక ప్రాజెక్ట్ ఎత్తు 41.15 మీటర్లకే అని చెప్పకనే చెప్పారన్నారు. గత బడ్జెట్‌లో ప్రాజెక్ట్ పూర్తికి ఇస్తామని చెప్పిన రూ 12 వేల కోట్లలో ఇచ్చింది 5 వేల కోట్లే అన్నారు. ఈ ఏడాది 3 వేల కోట్లు మాత్రమే ఇస్తే 2027 నాటికి ప్రాజెక్టు ఎలా పూర్తిఅవుతుందనీ ప్రశ్నించారు. మిగిలిన నిధుల సంగతి ఏంటన్నారు. రూ 20 వేల కోట్ల ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ మిగులు కోసం పోలవ రానికి, రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తుంటే కూటమి ప్రభుత్వం మౌనంగా ఉండటం సిగ్గుచేటన్నారు. కూటమిలో పెద్దన్నగా చెప్పుకొనే చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నోర్లు మెదపక పోవడం వారి పాలన తీరుకి నిదర్శనం అని తీవ్రంగా విమర్శలు చేశారు. ఇప్ప టికైన చంద్రబాబు పవన్ కల్యాణ్ కేంద్ర ప్రభు త్వంపై తమ పార్లమెంట్ సభ్యులతో గళం విప్పించి రాష్ట్రానికి నిధులు విడుదలకు బడ్జెట్‌ను సవరించే విధంగా చర్యలు తీసుకోవాలని కామన డిమాండ్ చేశారు.

# అంబటి రాంబాబు, జోగి రమేష్‌లపై చర్యలు తీసుకోవాలి

## కౌన్సిలర్ చుండ్రు సుబ్బారావు చౌదరి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



(నవతరం-మండపేట)

మాజీ మంత్రి అంబటి రాంబాబు, జోగి రమేష్‌లపై చట్టపరంగా తక్షణమే చర్యలు తీసుకోవాలని మండపేట పురపాలక సంఘ టిడిపి కౌన్సిలర్ చుండ్రు సుబ్బారావు చౌదరి( చిన్న చౌదరి) అన్నారు. మండపేట టౌన్ పోలీస్ స్టేషన్ లో సోమవారం ఆయన వీరిద్దరిపై ఫిర్యాదు చేశారు. తక్షణమే కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల నాలుగైదు రోజుల నుండి ప్రతిపక్ష పార్టీ వర్గీయులైన మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేష్ వీరిద్దరూ సభ్య సమాజం తలదించుకునేలా అన్‌పార్లమెంటరీ భాషలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయన భార్య ఆయన కుమారుడైన మంత్రి లోకేష్ లను నోటికి వచ్చినట్లు దూషిస్తున్నారని ఆరోపించారు. సభ్య సమాజం సిగ్గుపడేలా రాజ్యాంగ విలువలకు కోల్పోయి నానా బూతులు తిడుతూ రౌడీషీటర్ల వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధిని చూడలేక శాంతిభద్రతలు ఇబ్బందులు సృష్టించేందుకు ఎటువంటి వికృత చేష్టలకు పాల్పడుతు న్నారని ఆరోపించారు. నాలుగు పర్యాయాలు ముఖ్యమంత్రిగా అనుభవం ఉన్న చంద్రబాబు నాయుడు ను అనకానీ మనిషినీ తిట్టినట్లుగా తిడుతూ తిరిగి అధికార పార్టీపై బురద జల్లుతున్నారని విమర్శించారు. ఉన్నత విలువలు కలిగిన టిడిపి వ్యవస్థాపకులు ఎన్టీఆర్ కుమార్తె భువనేశ్వరిను అవమానించడం అనరాని మాటలు అనడం మహిళల సిగ్గుపడేలా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ను తిడుతున్నారని పేర్కొన్నారు. రాజ్యాంగ విలువలను కోల్పోయిన అంబటి రాంబాబు జోగి రమేష్ లపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# కాపులను రాజకీయంగా అణగ దొక్కడమే టీడీపీ లక్ష్యం

## మాజీ మంత్రి అంబటిపై దాడి గర్హనీయం

## వైయస్సార్సీపి యువజన సీనియర్ నేత సేనాపతి కిషోర్

నవతరం, పలాస

రాష్ట్ర జనాభాలో మెజార్టీ సామాజిక వర్గమైన కాపులను ఒక పథకం ప్రకారం రాజకీయ, సామాజికంగా అణగ తొక్కేందుకు తెలుగుదేశం పార్టీ లక్ష్యంగా పెట్టుకుందని వైఎస్ఆర్సిపి పలాస నియోజకవర్గం సీనియర్ యువజన నాయకుడు, తూర్పు కాపు సంక్షేమ సంఘం అధ్యక్షులు సేనపతి కిషోర్ ఆరోపించారు. వైఎస్ఆర్సిపి రాష్ట్ర నేత, మాజీమంత్రి అంబటి రాంబాబు తెలుగుదేశం పార్టీ గూండాలు హత్యాయత్నానికి పాల్పడిన తీరుకు నిరసనగా సోమవారం పలాస లో నిర్వహించిన కార్యక్రమం లో పాల్గొన్న వైయస్సార్సీపి యువజన నేత సేనాపతి కిషోర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో 1989 సంవత్సరానికి ముందు కాపులు ఎదుగుతారనే ఉద్దేశంతో తమ నాయకుడు వంగవీటి రంగా ను తెలుగుదేశం పార్టీకి చెందిన పెద్దల కుట్రలతోనే హత్య చేసినట్లుగా ఆరోపణలు లేకపోలేదు అన్నారు. రాష్ట్రంలో మంచి నాయకత్వ లక్షణాలు కలిగిన కాపు సామాజిక వర్గానికి చెందిన నేతలు ఉంటే వారిని ఆ రాజకీయంగా, సామాజికంగా అణిచివేయడం, నోరు కలిగిన వ్యక్తులు ఉంటే వారిని అడ్డు తొలగించుకోవడం తెలుగుదేశం పార్టీలో కొందరు పెద్ద నేతల ఎజెండాగా మారిందని సేనాపతి కిషోర్ విమర్శించారు. 2014 నుంచి 2019 వరకు కాపు నాయకుడు ముద్రగడ పద్మనాభంపై కూడా అక్రమ కేసులు పెట్టారని ఆయన గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అధికారంలోకి వచ్చినా కాపులను అణగ దొక్కడమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

వైయస్సార్సీపి ముఖ్య నాయకుడు అంబటి రాంబాబు కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రతిరోజు మీడియా ద్వారా ప్రజలకు వివరిస్తూ.. విమర్శలు చేస్తుండంతో శనివారం తెలుగుదేశం పార్టీ గూండాలు దాడి చేయడం దుర్మార్గపు చర్యని మండిపడ్డారు. ఆయన మీద దాడి చేసి మట్టు పెట్టాలనే ఉద్దేశంతో దారుణా నికి తెగపడ్డారన్నారు. ప్రభు త్వాన్ని ప్రశ్నించే గొంతుల్ని అణచివేయాలనే ఉద్దేశంతోనే ఈ దాడి జరిగిందని సేనాపతి కిషోర్ ఆరోపించారు. వైయ స్సార్‌సిపి ఆవిర్భావం నుంచి అంబటి రాంబాబు పార్టీ వాయి స్‌ను ప్రజల్లోకి తీసుకు వెళు న్నారని, ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారని, అందుకే అతనికి హతమార్చేందుకు కుట్రలు చేస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తిరుపతి లడ్డూ లో కల్తీ జరగలేదని సిబిఐ దర్యాప్తులో స్పష్టం చేసినప్పటికీ, తెలుగుదేశం పార్టీ రాజ్యాంగ వ్యవస్థలలో భాగమైన న్యాయ వ్యవస్థను కూడా తప్పు పట్టేందుకు సిద్ధమై, లడ్డూలో కల్తీ జరిగిందంటూ ఫ్లెక్సీలు వేసి టిడిపి బహిరంగ ప్రదేశాల్లో ప్రదర్శించడం ఎంతవరకు సమంజసం అంటూ అంబటి రాంబాబు ప్రశ్నిస్తే , తెలుగుదేశం పార్టీ గూండాలు ఆయనపై హత్యాయత్నం చేయడమే కాక ఆయన నివాసంపై కూడా దాడి చేసిన తీరు చూస్తే , కాపులపై ఎంత పగ ఉందో అర్థమవుతుందని సేనాపతి కిషోర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రికే ఇలా ఉంటే.. సామాన్యుల పరిస్థితి ఏమిటి? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా దిగజారయని, ప్రతిదానికి కర్మ ఫలం



ఉంటుందన్నారు. వైఎస్ఆర్సిపి అధికారంలోకి వస్తే అంబటి రాంబాబుపై దాడి ఘటనను విడిచి పెట్టే ప్రసక్తే లేదంటూ సేనాపతి కిషోర్ హెచ్చరించారు.

Printed by SIRIGIRI VARADARAJU, and published by SIRIGIRI VARADARAJU, on behalf of SIRIGIRI VARADARAJU, and printed at : Krathi Publications, D.No.18-11-12/1, Krishna Nagar, ward-39, RAJAHMUNDRY, EAST GODAWARI DIST. ANDHRA PRADESH STATE - 533 101, Published at : Kranthi Publications, D.No. : 18-11-12/1, Krishna Nagar Ward-39, RAJAHMUNDRY, EAST GODAWARI DIST, ANDHRA PRADESH STATE - 533101, Editor : SIRIGIRI VARADARAJU, Email: navataramraju@gmail.com, Cell : 9959007255